ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం । 19 । సెప్టెంబరు । 2025 పేజీలు 5



# ఇందిరమ్మ.. ఇసుక దుర్వినియోగం?

## దళారులదే హవా
## లబ్ధిదారుడి పేరు చెప్పి అనుమతులు
## అధికారుల వత్తాసు?

ఇందిరమ్మ ఇంటితో పాటు బయటి వారికి చెందిన ఇళ్లకు కూడా ఇసుక సరఫరా చేస్తున్నారు దళారులు. లబ్ధిదారుడికి తెలియ కుండా అతని పేరుతో అనుమతి తీసుకుంటున్నారు. వారికి వెంటనే రెవెన్యూ అధికారులు అనుమతి ఇస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లబ్ధిదారుడికైతే ట్రాక్టర్ లేదు.. ఇతర సాకులు చెప్పి వేధిస్తుంటారు.. అదే దళారులైతే సొంతగా వాహనాలు సమకూర్చు కోవడంతో గంటల వ్యవధిలో పని జరిగిపోతోందని తెలుస్తోంది. ఒక ఇందిరమ్మ ఇంటికి 10 ట్రిప్పుల ఇసుక కావాల్సి ఉండగా.. 15 ట్రిప్పులు తరలిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఈ విధంగా ఇసుకదారి మళ్లిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రామారెడ్డి సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి).

5

# వాగులు, వంకలు ఉధృతం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18. (ప్రజాజ్యోతి). జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన జిల్లాలోని అన్ని నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని ఈత కొట్టడానికి మరియు చేపలు పెట్టడానికి నీటి వనరుల వద్దకు వెళ్లవద్దని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా ప్రజలకు సూచించారు. అనుకోని ప్రమాదం జరిగితే ఆయా కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతాయని జిల్లాలో అన్ని నీటి వనరులు పూర్తిస్థాయిలో నిండి ఉన్నాయని, వాగులు, ఒర్రెలు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయని స్నానం చేయడానికి, చాపలు పట్టడానికి చెరువులు మరియు వాగుల వద్దకు వెళ్లరాదన్నారు. ఏ మాత్రం చిన్న వర్షం కురిసిన లో లెవెల్ కల్వర్టులు బ్రిడ్జిలపై నుండి వర్షం నీరు ప్రవహిస్తుంది కాబట్టి వర్షం పడిన సమయంలో ప్రజలు ప్రయాణాలు చేయరాదని అధికారుల సూచనలు పాటించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు ప్రమాదకరమైన నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల విద్యాసంస్థలలో శుభ్రమైన పౌష్టికాహారం అందేలా చూడాలని, గ్రామాలు, పట్టణాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్గా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు జిల్లాలో /ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రమాదానికి గురికాకుండా ఉరుములు పడే సమయంలో ఇండ్లలోనే ఉండాలని, ఎత్తయిన టవర్లు, విద్యుత్ స్తంభాలు, చెట్ల కిందికి వెళ్లరాదని, పొలాలకు, నీటి వనరుల వద్దకు వెళ్లారాదని, ఎలక్ట్రానిక్ పరికరాలకు దూరంగా ఉండాలని, బహిరంగ ప్రదేశంలో ఉంటే తక్కువ ఎత్తులో నేలపై వంగి కూర్చోని చెవులను మూసుకోవాలని సూచించారు.



# ఇద్దరి గల్లంతు

## బ్రాహ్మణపల్లిలో ఒకరు.. అచ్చంపేటలో మరొకరు
## రెండుచోట్ల పరిస్థితిని సమీక్షించిన సబ్ కలెక్టర్

నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 18. నిజాంసాగర్ మండలంలో బుధవారం వేరు వేరు చోట్ల ఇద్దరు వ్యక్తులు నీటిలో గల్లంతైన విషయం తెలిసింది. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని స్మశాన వాటిక వద్ద గల కుంటలో గ్రామానికి చెందిన మొగులయ్య స్నానానికి వెళ్లి నీట మునిగి గల్లంతు కాగా, మండలంలోని అచ్చంపేట సమీపంలో గల నాగమడుగులో నిజాంసాగర్ పట్టణానికి చెందిన రవి బుధవారం గల్లంతయ్యారు. గురువారం స్థానిక ఎస్సై శివకుమార్ పర్యవేక్షణలో బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డి ఫైర్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఘటన స్థలాలకు చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం స్థానికుల నుండి ఘటన గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విస్తృతంగా చేపడుతున్న రిస్కు టీం గాలింపు చర్యలను ఆమె పర్యవేక్షించారు. ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాలని ఫైర్ సిబ్బందికి సూచించారు. ఘటన స్థలాలలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గుండెలు బాదుకుంటూ రోధిస్తున్నారు.



# తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన పండగ బతుకమ్మ

## వైస్ ఛాన్సలర్ యాదగిరిరావు

నిజాంబాద్ రూరల్: సెప్టెంబర్, 18 (ప్రజా జ్యోతి). డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఉమెన్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బ్రమరాంబిక ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు గురువారం ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్. టి. యాదగిరిరావు ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి అతిథిగా హాజరై బతుకమ్మలకు పసుపు కుంకుమ సమర్పించినారు. అనంతరం వైస్ ఛాన్సర్ టి యాదగిరిరావు బతుకమ్మ సంబరాలకు హాజరై విశ్వవిద్యాలయ టీచింగ్ నాన్ టీచింగ్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతిలో ముఖ్యమైన పండుగని, ఇది ప్రకృతి సౌందర్యాన్ని, స్త్రీల ఐక్యతను, మరియు ప్రకృతి వనరుల సంరక్షణను సూచిస్తుందన్నారు. రంగు రంగుల పూలతో గౌరమ్మను పేర్చి, తొమ్మిది రోజుల పాటు ఆటపాటలతో జరుపుకొని చివరిరోజు పూలను నీటిలో వదులుతారన్నారు. ఈ పండుగ స్త్రీల స్ఫూర్తికి, తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించడం, ప్రకృతి వనరులను కాపాడటం వంటి వాటికి ప్రాముఖ్యత ఇస్తుందనిఅభిప్రాయపడ్డారు.

## 450 ఎకరాల్లో పంట నష్టం

## ఏవో భాను శ్రీ



రామారెడ్డి సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు చెరువులు పొంగి ప్రవహించడం వలన మండలంలోని పలు గ్రామాలలో రైతు వేసిన పంట నష్టం సుమారు 450 ఎకరాలు ఇందులో 447 ఎకరాలు వరి,3 ఎకరాల పత్తి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగిందని స్థానిక ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్ తెలిపారు.

## సంపూర్ణ ఆరోగ్య మహిళతోనే శక్తివంతమైన కుటుంబం



భిక్కనూరు, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి). భిక్కనూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "స్వస్తనారి" కార్యక్రమంలో ముఖ్యంగా మహిళా ఆరోగ్యానికి పెద్దపీటను వేస్తూ..చదువు, నైపుణ్యాలే కాదు సంపూర్ణ ఆరోగ్య వంతురాలు అయిన స్త్రీ కుటుంబాని మరియు దేశాని శక్తివంతంగా తీర్చిదిద్దుతుందని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ పథకాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ జిల్లా వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఆదేశాలతో...వైద్యాధికారి యమీమా ఆధ్వర్యంలో రామేశ్వర్ పల్లి, కచాపూర్, ఇస్సన్నపల్లి గ్రామాలలో ఉన్న ఆరోగ్యఉప కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో ముఖ్యంగా స్త్రీలు ఎదుర్కొనే నోటి,రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు, రక్తహీనత, టీబీ పరీక్షలు, టెలి మానస్ పరీక్షలు, రుతుస్రావ సంబంధిత పరీక్షలు, గర్భిణి స్త్రీలకు ప్రత్యేక చికిత్స ,పోషకాహార విలువలను గురించి తెలియజేయడం.శిశు మరియు బాల ఆహార పద్ధతులను గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని వైద్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అమిత ఏఎన్ఎం మాధవి, పూజ ,శ్యామల ,సూపర్వైజర్ రాజమణి మరియు ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల అవస్థలు

గాంధారి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఎ.సి.ఎస్) కార్యాలయం వద్ద గురువారం రైతులకు యూరియా పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మోహన్ రెడ్డి, స్థానిక ఎస్.ఐ ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి రాజా లింగం పరిశీలించారు. ఉదయం నుంచి క్యూలైన్‌లో నిలబడి ఉన్న రైతులకు పోలీసుల సమక్షంలో యూరియా సరఫరా జరిగింది.జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..రైతులు అధిక మోతాదులో యూరియా వాడకూడదని, వరి పొలాల్లో చీడపీడలు, వ్యాధుల నివారణకు పరిమిత వినియోగం పాటించాలని సూచించారు.రైతులకు అవసరమైన ఎరువులు పారదర్శకంగా అందజేస్తున్నామని, ఎవరికీ ఇబ్బంది కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



## పట్టుబడిన లిక్కర్



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 18. (ప్రజాజ్యోతి). నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అయిన రక్షణ శాఖకు, మిలిటరీ కి సంబంధించిన లిక్కర్ను కలిగి ఉంటే అలాంటి వారిపై కేసులు చేయడం జరుగుతుందని కామారెడ్డి ఎక్సైజ్ సీఐ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి , కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి బి. హన్మతరావు ఆదేశాల మేరకు, నమ్మదగిన సమాచారం తో కామారెడ్డి తన సిబ్బందితో కలిసి పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామములోని ఒక ఇంటిలో సోదాలు జరపగా ఒక కార్యక్రమం కొరకు తెచ్చిన డిఫెన్స్ లిక్కర్ లబించినదనీ, ఆ ఇంటి వద్ద మొత్తం (55) సీసాల మిల్ట్రీ లిక్కర్ సుమారు (41.25) లీటరు లు లభ్యమైనదనీ నిందితుడు హన్మండ్లు పై కేసు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. ఇలాంటి నాన్ డ్యూటీ వేడి లిక్కర్, రక్షణ శాఖ, మిలిటరీ కలిగి ఉంటే కేసులు చేయడం జరుగుతుందన్నారు. ఈ సోదాలో ఎక్సైజ్ ఎస్ ఐ యం. విక్రం కుమార్, ఎక్సైజ్ ఎస్సై, బి. శ్రీనివాస్ రావు, సిబ్బంది ఎస్.కె, పాషా. ఏం. మైసరాజు, కె. దేవా కుమార్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 18. గురువారం పోతంగల్ మండలం జల్లా పల్లి విలేజ్ లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ రావడం జరిగింది ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల అధ్యక్షుడు నవీన్ జల్లాపల్లి పార్టీ అధ్యక్షుడు ఆరిఫ్ మోరే కిషన్ సమీర్ మాజీ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు తెల్ల రవికుమార్ మాజీ జెడ్పిటిసి సయ్యద్ ఫారుక్ హైమత్ యూసుఫ్ ఇబ్రహీం పెరోస్ జునేత్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## టేక్రియల్ లో మెగా హెల్త్ క్యాంప్

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి. స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఈరోజు కామారెడ్డి జిల్లాలోని టెక్రియల్ లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది . దేశవ్యాప్తంగా స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవళి, సుజాత ఆశ వర్కర్స్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వస్థ నారీ, సశక్త కుటుంబం కార్యక్రమంల మహిళల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరచడం ద్వారా కుటుంబాలను బలోపేతం చేయడం. మహిళా ఆరోగ్యం పై అవగాహన కల్పించడంపోషకాహార అవసరాలువ్యాధుల నివారణ గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెనోపాజ్ సమయంలో జాగ్రత్తలు మానసిక ఆరోగ్యం పై దృష్టి ఒత్తిడి నిర్వహణఆత్మవిశ్వాసం పెంపొందించటంకుటుంబ సహకారం పొందే మార్గాలు కుటుంబానికి మహిళల పాత్రను గుర్తించడ ఆరోగ్య శిబిరాలుబోధన కార్యక్రమాలు ఆరోగ్యంపై, పోషణపై మహిళలకు ఉచిత వైద్య పరీక్షలురక్తపరీక్షలు, బీపీ, షుగర్ లాంటి పరీక్షలుమానసిక ఆరోగ్యంపై ప్రభుత్వ పథకాలపై అవగాహన మాతృశక్తి యోజన, ఆంగన్‌వాడీ సేవలు, మొదలైనవి.



## బాన్సువాడ బస్టాండ్ లో స్వచ్ఛ భారత్



బాన్స్ వాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 18. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అక్కడ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ వేసి నీటితో బస్టాండును శుభ్రంగా చేయడం జరిగింది. మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నీలం చిన్న రాజులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారత ప్రధానిగాభారతదేశ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా పెంచారని ఆయన ప్రధాని పదవికి వన్నె తెచ్చారని అన్నారు తాజాగా భారత ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ తగ్గించడం వల్ల ఎంతో మంది పేదవారికి మధ్యతరగతి ప్రజలకు కొనుగోలు ధరలు తగ్గే అవకాశం ఉంద ని ఇది పేద ప్రజలను ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి చీదర్ సాయిలు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ తృప్తి ప్రసాద్ సున్నం సాయిలు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ అనిల్ సాయి దత్తు ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకట్ల రాజు బీజేవైఎం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాజా సింగ్ బిజెపి నాయకులు అశ్విన్ విశాల్ సాయి రెడ్డి నాగరాజు సంతోష్ లక్ష్మణ్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి .ఈరోజు ఉదయం ప్రైమరీ స్కూల్లో పిల్లలకు సిటింగ్ మ్యాట్స్ మనవూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతల రవితేజగౌడ్3000 గడీల సుధాకర్ 1500 గడ్డం రాజ్ కుమార్ రెడ్డి1500 గార్ల ఆర్థిఖ సహాయంతో ఇవ్వటం జరిగింది ఇట్టి కార్యక్రమములో అధ్యక్షులు సున్నపు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి కొలిమి సురేష్ రెడ్డి సహాయ కార్యదర్శి యూనుస్ డోనర్ చింతల రవితేజగౌడ్ సలహా దారులు బీంరెడ్డి శంకర్ గౌడ్ రాజు కుమారరెడ్డి రాజేందర్ గౌడ్ గోవర్ధన్ రమేష్ గౌడ్ సంతోష్ (%అఅంంఅ) %ప్రభాకర్ సభ్యులు ప్రభాకర్ మెడికల్ శ్యాం ప్రకాష్ గ్రామస్తులు నర్సింలు గోపాలరెడ్డి వడ్ల రాజేందర్ మంగలి అంజి సంజీవ్ చారి లింగము ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పాలన అధికారిని సన్మానించిన నాయకులు



నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 18. నిజాంసాగర్ మండలంలోని పలు గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులను నియమించారు. మండలంలోని వెలగానూర్ గ్రామానికి ఎంపికైన గ్రామ పాలన అధికారి కిరణ్ ను డ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడియం వీర రెడ్డి ఆయనను గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాట్కరి రాజారాం, యువత అధ్యక్షుడు కయ్యం సంపత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పోచయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొడుగుల పంపిణీ

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి. అడ్లూరు నందు విద్యార్థులందరికీ శ్రీశ్రీఅవం ఎతీఅజవ ఘ్రిఅఎఅఅఎ% వారు శ్రీ డాక్టర్ శ్రావణ్ కుమార్ వీణ శ్రీలక్ష్మి హాస్పిటల్ కామారెడ్డి గారి చేతుల మీదుగా గొడుగుల పంపిణీ చేయడం జరిగినది. దానిలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాలరాజ్ సహా ఉపాధ్యాయులు జి శ్యామ్ కుమార్ పాఠశాల చైర్మన్ రవిత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాన్సువాడ యువకుడి ఘనత



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 18. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటారబుల్ రోడ్గా గుర్తింపు పొందిన ఉమ్లింగ్ లా పాస్ (లడఖ్)కు చేరుకోవడం ద్వారా కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం ఆదర్శ కాలనాకు చెందిన మచ్చ సంగీత%-%కొండలరావు దంపతుల కుమారుడు మచ్చ వంశీకృష్ణ అరుదైన రికార్డు సాధించాడు. సముద్ర మట్టానికి 19,024 అడుగుల ఎత్తులో ఉన్న ఈ ప్రదేశం సాహసయాత్రికులకు కఠినమైన సవాళ్లను విసురుతుంది. మంచు, కొండచరియలు విరిగిపడటం, తక్కువ ఆక్సిజన్ లభ్యత వంటి ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ, వంశీకృష్ణ తన నాలుగు స్నేహితులతో కలిసి ఆగస్టు 16న ప్రారంభించిన యాత్రను విజయవంతంగా పూర్తి చేశాడు. అనుకున్న గమ్యానికి చేరుకున్న అనంతరం ఆయన విజయం కోసం నంది పలికాడు. ఈ రికార్డు తనకు గౌరవం తెచ్చిపెట్టిందని వంశీకృష్ణ ఆనందం వ్యక్తం చేశాడు.తన కుమారుడు సాధించిన ఈ అరుదైన విజయంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. బంధుమిత్రులు, స్నేహితులు, స్థానికులు వంశీకృష్ణ భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆరోగ్య శిబిరం ఏర్పాటు పట్ల సంతృప్తి



ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 18. ఇందల్వాయి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ ససక్త్ పరివార్ అభియాన్ " 'ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమం కిందమెగా ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ సేహనాజ్,స్త్రీల వైద్య డాక్టర్ రమ్య,చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ అవంతి,కంటి వైద్య నిపుణులు లక్ష్మినరసయ్య 200 మంది రోగులను పరీక్షించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆరోగ్య శిబిరం ఏర్పాటు ప్రక్రియ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ షారోన్ షైని క్రిస్టినా, ఆయుష్ వైద్యధికారిని డాక్టర్. భువన,ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, దేవపాలం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లి ముర్రుపాలు బిడ్డకు ఆరోగ్య రక్ష

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 18 ( ప్రజా జ్యోతి). నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో గత మూడు రోజులుగా నిర్వహించిన పోషణ బి పడాయి బి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా గురువారంతో ముగిసిందని సీడీపీఓ స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో అంగన్వాడి సూపర్వైజర్లకు పలు సూచనలు చేస్తూ, పౌష్టికాహారం ప్రాముఖ్యత, చిన్నారుల ఆహారపు అలవాట్లు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించే పద్ధతులు, తల్లి ముర్రుపాలు ఆరోగ్య రక్షా అని అన్నారు. ముర్రు పాలు ఇచ్చే అవసరం, గర్భిణీ స్త్రీల ఆహారపు జాగ్రత్తలు, పిల్లల బరువును పర్యవేక్షించే విధానాలు వంటి అనేక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించామని ఆమె వివరించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసంపౌష్టికాహారం అత్యంత కీలకం. అంగన్వాడి సిబ్బంది ఈ అంశాలను గ్రామీణ స్థాయిలో తల్లిదండ్రులకు చేరవేయడంలో మరింత కృషి చేయాలి. శిశు మరణాలను తగ్గించేందుకు, బాలలలో రక్తహీనత, పోషక లోపాలను తగ్గించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సవిత, అరుణకుమారి, నాగలక్ష్మి తదితరులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. అలాగే శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలులోకి తీసుకురావడానికి సంకల్పం వ్యక్తం చేశారు.

## 8.5 లీటర్ల గుడుంబా స్వాధీనం

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 18. ఇందల్వాయి మండల కేంద్రంలోని నిజామాబాద్ టాస్క్ ఫోర్స్,భీంగల్ ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ గుడుంబా స్థావరాలపైనా మెరుపు దాడులు చేశారు. ఇందల్వాయి మండలంలోని మేగ్య నాయక్ తండా, గండి తండా, త్రియంబకపేట, దేవుని తండాలోని గుడుంబా తయారీ స్థలాలపై దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేశారు.లంబాని పల్యా రవి, త్రియంబక్పేట్ తండా లకావత్ లాలియా, బాదావత్ రమేష్,మేగ్యా నాయక్ తండా లలో 8.5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారన్నారు,అనంతరం తాశీల్దాదు ముందు అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న ముగ్గురిని ఎమ్మార్వో ముందు బైండోవర్ చేయడమైనది

## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 18 (ప్రజా జ్యోతి). తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో రాజేంద్రకుమార్. గురువారం డిచ్పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో అన్ని గ్రామ పంచాయతీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, "ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 22-ఏ రిజిస్టర్ సిద్ధత, సక్రమంగా నిర్వహణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో రిజిస్టర్ ప్రిపరేషన్ పద్ధతిగా ఉండాలని, లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు.అలాగే సంబంధిత పత్రాలు, రికార్డులు సమయానికి సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పించాలన్నారు. ప్రజల సౌలభ్యం కోసం ప్రతి వివరమూ పారదర్శకంగా నమోదు కావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని స్పష్టం చేశారు. నూతనంగా వచ్చిన జిపిఓలతో సమావేశమై వారితో మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులతో కలిసిమెలిసి పనులు చేసుకోవాలని వారికి సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే పనులు చేయాలని వారిని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సతీష్, ఆర్ఐ లు సంతోష్, ప్రభు, రేవెన్యూ సిబ్బంది, నూతనంగా వచ్చిన జిపిఓ లు గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.





## కాత్యాయని పుట్టిన రోజు వేడుకలు

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి. కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు పత్రి. సురేష్ కుమార్తె పత్రి కాత్యాయని పుట్టిన రోజు సందర్భంగా కేకు స్వీటు మిఠాయిలు తినిపించారు ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ మెంబర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు పరివార్ అభియాన్ దోహదం

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్**





నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి): మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్ అన్నారు. గురువారం స్వస్త్ నారి సాక్షాత్ పరివార్ అభియాన్ లో భాగంగా నాగిరెడ్డిపేట్ గ్రామంలో వైద్య శిబిరాన్నినిర్వహించారు. మహిళల ఆరోగ్యంలో భాగంగా రక్తహీనత, తల్లి శిశు సంరక్షణ,మంచి పోషకాహారం,పరిశుభ్రత జీవన శైలిపై ప్రత్యేక అవగాహన,మానసిక ఆరోగ్యానికి కౌన్సిలింగ్ ఈ వైద్య శిబిరంలో మహిళలకు సూచించామని, ఈ శిబిరానికి 102 మంది మహిళలు హాజరయ్యారనివారికి పలు రకాల పరీక్షలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏల్లారెడ్డి సిహెచ్సి ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ సాయి అశోక్,ఆయుష్ డాక్టర్ దీప, ఎంపీడీఓ లలిత కుమారి డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్,ఎస్సై భార్గవ్ గౌడ్,సూపర్ వైజర్లు సునంద, మణెమ్మ,డీఈవో బాలకృష్ణ, ఏఎన్ఎం మణెమ్మ,మేల్ వర్కర్ మురళి ,అశ్వక్ ,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నలుగురికి రూ.20,000 జరిమానా

నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్18(ప్రజాజ్యోతి). నాగిరెడ్డిపేట మండలం అక్కం పల్లి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులకు ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి సుష్మ జరిమానా విధించినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం....2019లో గ్రామానికి చెందిన నీల సిద్ధిరాములు అనే వ్యక్తితో ఇంటి వివాదం విషయంలో నలుగురి మధ్య ఘర్షణ జరిగిందని ఈ ఘటనపై అప్పటి నాగిరెడ్డిపేట ఎస్సై మోహన్, నీల సిద్ధిరాములు ఫిర్యాదు మేరకు దండు నర్సింలు,దండు అంజయ్య, దండు శివరాములు, దండు గణేష్ లపై కేసు నమోదు చేయడంతో, ఎల్లారెడ్డి న్యాయస్థానంలో సాక్ష్యాలు, వాదనలు విన్న అనంతరం, న్యాయమూర్తి నిందితులకు ప్రతి ఒక్కరికి 5000 రూపాయలు చొప్పున 20వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని ఎస్సై తెలిపారు.

## పోక్సో, గ్రేవ్ కేసుల్లో ఇన్వేస్టిగేషన్ వేగరం

**సమావేశంలో అధికారులతో సీపీ చైతన్య**



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 18 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశం పోలీస్ కార్యాలయంలోని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ దిగువ విషయాలు క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. వినాయక చవితి , మిలాద్-ఉన్-నభీ పండుగలను శాంతియుతంగా నిర్వహించిన సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ విధినిర్వాహనలు నిర్వహించిన సిబ్బందికి "ప్రశంసా పత్రములను " అందజేశారు. రాబోయే దేవినవరాత్రి ఉత్సవాలు , దీపావళి పండుగలను ప్రజలందరూ శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులతో నిర్వహిం చిన నెలవారి నేర సమీక్షసమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ( అండర్ ఇన్వేస్టిగేషన్) కేసులలో గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ మరియు నాన్ గేవ్కేసులలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతీకేసులలో క్వాలిటీ ఇన్వేస్టిగేషన్తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జ్షీటు వరకు ప్రతివిషయాన్ని కూలంకుశంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అని అన్నారు. పోక్సో మరియు గ్రేవ్ కేసులలో త్వరితగతిన ఇన్వేస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జ్షీటు దాఖాలు చేయాలి అన్నారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) శ్రీ బస్వారెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఎ.సి.పి లు శ్రీ రాజా వెంకట్ రెడ్డి, శ్రీ జె. వెంకట్ రెడ్డి శ్రీ శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ సతీష్ , సి.ఐలు , ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

మోర్తాడ్ సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామానికి చెందిన చెగంటి లక్ష్మి వయస్సు 50 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరల నుండి మానసిక పరిస్థితి సరిగా లేక బాదపడుతున్నారని గురువారం ఉదయం అందాజ 6 గంటల నుండి 12 గంటల సమయం మద్యలో ఇంట్లో ఎవరికి చెప్పాకుండ ఇంటినుండి బయటకు వెళ్ళి ఇంటికి తిరిగి రాలేదని ఆమె భర్త చేగంటి చిన్న భూమన్న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోద్ చేసి దర్యాప్తు ప్రారంబించనైనది అని మోర్తాడ్ ఎస్ఐ బి రాము అన్నారు.



# ఆటలలో గెలుపు ఓటమి సహజం

**రూరల్ ఎమ్మెల్యే, డా: రేకులపల్లి భూపతి రెడ్డి**



నిజామాబాద్ రూరల్ సెప్టెంబర్, 18 (ప్రజా జ్యోతి). నిజామాబాద్ జిల్లా రూరల్ జక్రాన్ పల్లి మండలం పడకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల అంతర పాఠశాల క్రీడలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, డా: రేకులపల్లి భూపతి రెడ్డి క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను కూడా ఆడాలని ఆయన అన్నారు. క్రీడలు మనిషికి ఉల్లాసాన్నిస్తాయని విద్యార్థులకు సూచించారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని రెండిటిని సరి సమానంగా తీసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పడకల్ గ్రామంలో నూతన పాఠశాల భవన నిర్మాణానికి సహకరిస్తానని , స్మశాన వాటికకు వెళ్లే మాలాగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి మరియు పడకల్ పెద్ద చెరువు అలుగు నిర్మాణానికి తన వంతు సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్, హెచ్ఎం సురేందర్ రెడ్డి , పి ఈ టి శ్రీనివాస్, డీఈవో అశోక్, ఎమ్మార్వో కిరణ్ మై, ఎండిఓ సతీష్ కుమార్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి,పడకల్ వీడిసి కమిటీ మెంబర్స్, నిజామాబాద్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, సాయి రెడ్డి, చిన్న సాయి రెడ్డి, ఆర్మూర్ గంగారెడ్డి, కొలి ప్యాక్ భాస్కర్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూపర్ వినోద్, నట్టా తిరుపతి, లక్ష్మణ్, ఆర్మూర్ గంగారెడ్డి, నాగుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.,

## రూరల్ ఎమ్మెల్యే ని కలిసిన శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యులు



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ):సెప్టెంబర్ 18. ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని నిజామాబాద్ తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే స్థానుకులంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల లింగయ్య, గొల్ల గంగాధర్, జక్కుల భూమయ్య, గొల్ల శ్రీను, జక్కుల లింబాద్రి, గొల్ల రాంబాబు, బుచ్చన్న, భోగం బాలకృష్ణ, గొల్ల బాలకృష్ణ,శ్రీను, గొల్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## టి ఈ టి పై సుప్రీం తీర్పును సమీక్షించాలి




బాల్కొండ ఆర్ సి సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి. నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఐదేళ్ళ పైబడి సర్వీసున్న ఇన్ సర్వీస్ టీచర్లందరూ రెండేళ్ళలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఉత్తీర్ణులు కావాలని లేదంటే ఉద్యోగాన్ని వదులుకోవాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఈ నెల 1 న ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సర్వీసులో ఉన్న సీనియర్ టీచర్ల ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలని చెంగల్, బడా భీంగల్, గోను గోపుల, జాగిర్యల తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య, భీంగల్ మండల అధ్యక్షులు జాన్ విల్సన్, ప్రధాన కార్యదర్శి గట్టు ఈశ్వరు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి దాసు కార్యదర్శి మదర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నార .

# జర్నలిస్టులపై దాడికి వ్యతిరేకంగా నిరసనలు

బాల్కొండ ఆర్ సి సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి.నిజామాబాద్ జిల్లా, మోర్తాడ్ ఇటీవల ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కులస్థుల వీడీసీ సభ్యుల మధ్య జరిగిన గొడవను కవర్ చేయడానికి వెళ్లిన అశోక్ అమ్మ న్యూస్ జర్నలిస్టు పై జరిగిన దాడిని నిరసిస్తూ, గత కొన్ని రోజుల కిందట భారత్ ఛానల్ రిపోర్టర్ దుకాణం నిప్పు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని మోర్తాడ్ మండల కేంద్రంలో జర్నలిస్టులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మోర్తాడ్ లోని ఎన్ హెచ్ 63పై జర్నలిస్టులు రాస్తారోకో నిర్వహించి, ధర్నా చేశారు. బాల్కొండ నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులు మోర్తాడ్ తాసిల్దార్ కు మోర్తాడ్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తులు అందజేశారు. జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇట్టి నిరసన కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘాలు, బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘ నాయకులు, ధర్మసమాజ్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఇట్టి నిరసన కార్యక్రమానికి బాల్కొండ నియోజకవర్గం, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతపై అవగాహన సదస్సు



గాంధారి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి). గాంధారి మండల కేంద్రంలో గురువారం మహిళా సాధికారితపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది.కామారెడ్డి జిల్లా జడ్జి నాగ రాణి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చట్టపరమైన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న అరాచకాలు, గృహహింస చట్టం, బాల్య వివాహాల నివారణ, ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి విషయాలను విపులంగా వివరించారు.జిల్లా జెండర్ స్పెషలిస్టులు తులసి, శారద సమన్వయం చేసిన ఈ సమావేశంలో స్థానిక తహసీల్దార్ రేణుక చౌహన్, ఎంపీడీఓ రాజేశ్వర్, ఏపిఎం ప్రసన్న కుమార్, సీసీలు, అకౌంటెంట్లు పాల్గొన్నారు.జడ్జి నాగ రాణి మాట్లాడుతూ.. "మహిళలు చట్టపరమైన అవగాహనతో ముందుకు సాగితేనే సమాజంలో సమానత్వం సాధ్యం" అని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ..ఇసుక దుర్వినియోగం!



రామారెడ్డి సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి). తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం. ఇల్లు లేని ప్రతి కుటుంబంకు సొంత ఇంటి కల నెరవేరాలని ఈ పథక ఉద్దేశం. ఇటీవల ఇసుక రేటు లబ్ధిదారులకు గుదిబండలా మారడంతో భారం పడకుండా గ్రామ శివారులోని వాగులు, కాల్వల ద్వారా చేరువు కుంటల నుంచి ఇసుకను నేరుగా వారి ఇళ్లకు సప్లై చేసుకోవచ్చని, ప్రతీ ఇంటికి 10 ట్రిప్పుల ట్రాక్టర్ ఇసుకను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

సంబంధిత గ్రామ సెక్రటరీ అనుమతితో తాసిల్దార్ కార్యాలయంలో ఏ రోజుకి ఆరోజు పరిమితి తీసుకోవాలి. లబ్ధిదారులకు పర్మిట్లు మధ్యాహ్నం ఇస్తున్నారు. అదేరోజు ఆ పర్మిట్ కాల పరిమితి సాయంత్రం సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అలాంటిది లబ్ధిదారునికి సమయం సరిపోక అవస్థలు పడుతున్నాడు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రతి తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక పర్మిట్ కౌంటర్ కొద్ది రోజులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**దళారుల చేతివాటం..?**

దళారులకు పది నిమిషాల్లో పర్మిట్ ఇస్తున్నారు. విషయం ఏమిటంటే లబ్ధిదారునికి తెలవకుండా వారి పేరు మీద పర్మిట్ తీసుకోవడం. దళారులు నేరుగా కార్యాలయం చుట్టూ తిరిగి పర్మిట్ లు తీసుకోవడం పై చర్యలు తీసుకోవాలి. అలాగే లబ్ధిదారులు నేరుగా కార్యాలయానికి వచ్చే విధంగా ఆంక్షలు విధించాలి. ఇలా చేయడం వలన నేరుగా లబ్ధిదారునికి అవసరమైన మేరకు ఇసుక తక్కువ రేటుకు సప్లై జరుగుతుంది.

